# పాఠశాల అభివృద్ధి కోసం నగర డిప్యూటీ మేయర్‌కు వినతి




హైదరాబాద్, మార్చి 19:హైదరాబాద్ నగరంలోని లాలాపేట్ గాడి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో "మన ఊరు - మన బడి" కార్యక్రమం కింద పాఠశాల అభివృద్ధి కోసం పాఠశాల యాజమాన్యం డిప్యూటీ మేయర్ కు వినతిపత్రం అందజేశారు. శనివారం తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయం వద్ద గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి టి యు సి రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డి, ప్రిన్సిపాల్ శోభారాణి, టీచర్ తిరుపతిరెడ్డి, సరస్వతి, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ ఆహ్వానం సేవ

**చిమ్మపూడి ఫౌండేషన్**
**శ్రీ త్యాగరాయ గానసభ**
**శ్రీ శుభకృత్ (ఉగాది వేడుకలు)**

తేది : 28-03-2022 సోమవారం సా॥ 5-30 గం॥లకు
వేదిక : శ్రీ కళా సుబ్బారావు కళావేదిక, త్యాగరాయ గానసభ, చిక్కడపల్లి, హైదరాబాద్

ముఖ్యఅతిథి & సన్మానకర్త : డా॥ కె.వి.రమణ గారు ఐ.ఏ.ఎస్. (రి.)
తెలంగాణ ప్రభుత్వ సలహాదారు & చిమ్మపూడి ఫౌండేషన్ గౌరవసలహాదారు

సభాధ్యక్షులు : శ్రీ కళా జనార్దనమూర్తి గారు, అధ్యక్షులు, శ్రీ త్యాగరాయ గానసభ
గౌరవ అతిథి : డా॥ వోలేటి పార్వతీశం గారు, ప్రముఖ సాహితీవేత్త
సమన్వయకర్త : శ్రీ చిమ్మపూడి శ్రీరామమూర్తి గారు
వ్యవస్థాపక అధ్యక్షులు, చిమ్మపూడి ఫౌండేషన్
గ్రంథావిష్కరణ : Mr. వింతమనస్తత్వం (కథా సంపుటి)
రచయిత శ్రీ ప్రతాప వెంకట సుబ్బారాయుడు గారు
కవన దవనం (కవితా సంపుటి)
కవయిత్రి శ్రీమతి పి.వి.ఎల్.సుజాత గారు
గ్రంథ సమీక్ష : శ్రీ సాధన నరసింహాచార్యులు గారు
పురస్కారాలు : శ్రీ మల్లంపల్లి సుబ్రహ్మణ్యశర్మ భాగవతారు గారికి
శ్రీమతి కొణకంచి జ్ఞానప్రసూన గారిచే కళాశారద నగదు పురస్కారం
సిద్దిపేట ఆనంద బాలసదనానికి చిమ్మపూడి ఫౌండేషన్‌చే ఆర్థికసహాయం
అంతర్జాతీయ తెలుగు ఎన్.ఆర్.ఐ. రేడియో వ్యాఖ్యాత
సేవాదర్పణ్ శ్రీమతి కొత్తూరు శ్రీదేవి (బెంగళూరు) గారికి సత్కారం

ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు :
1. వేదాశీర్వాదం (చతుర్వేద పండితులచే) 2. ధ్వన్యనుకరణ : టి. సాందీప్ సాయి (ఇంటర్ ప్రథమ)
3. ఇంద్రజాలం : పి. లలితేజ్ (8వ తరగతి) 4. రంగస్థల పద్యగానం : బి. అక్షయచైత్ర (9వ తరగతి)

చిమ్మపూడి వెంకట సత్యనారాయణ
కార్యదర్శి, చిమ్మపూడి ఫౌండేషన్

శ్రీమతి కళా శారదాదీక్షితులు
కార్యదర్శి, శ్రీ త్యాగరాయ గానసభ

# జిఐ ట్యాగ్ చేసిన స్థానిక వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులను ప్రోత్సహించడంపై కేంద్రం దృష్టి

న్యూఢిల్లీ, మార్చి 19:స్థానికంగా లభించే భౌగోళిక సూచికలు (జిఐ) ట్యాగ్ చేయబడిన వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులను ప్రోత్సహించే ప్రయత్నంలో, కేంద్రం కొత్త ఉత్పత్తులు , కొత్త ఎగుమతి ప్రాంతాలను గుర్తించడానికి ప్రయత్నిస్తోంది.

డార్జిలింగ్ టీ , బాస్మతి రైస్ లు ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే మార్కెట్లను కలిగి ఉన్న భారతదేశం యొక్క రెండు ప్రముఖ జిఐ-ట్యాగ్ డ్ వ్యవసాయ ఉత్పత్తులు, కాగా, దేశం నలుమూలల్లో జిఐ-ట్యాగ్ చేయబడ్డ ప్రొడక్ట్ లు ఇంకా అనేకం ఉన్నాయి, అయితే ఇవి మరింత సంభావ్య కొనుగోలుదారులను చేరుకోవడానికి నమ్మకమైన కస్టమర్ లు అవసరం.

ప్రధాన మంత్రి ఇచ్చిన 'వోకల్ ఫర్ లోకల్', ' ఆత్మనిర్భర్ భారత్' పిలుపుకు అనుగుణంగా, కేంద్రం, అగ్రికల్చరల్ అండ్ ప్రాసెస్డ్ ఫుడ్ ఎక్స్ పోర్ట్ డెవలప్ మెంట్ అథారిటీ (ఎపిఇడిఎ) ద్వారా, కాలా నమక్ రైస్, నాగ మిర్చా, అస్సాం కాజీ నెము, బెంగళూరు రోజ్ ఆనియన్, నాగ్ పూర్ ఆరెంజ్, జిఐ రకాల మామిడి పండ్లు , జిఐ ట్యాగ్ చేయబడిన షాహి లిచ్చి, భాలియా గోధుమ, మదురై మల్లి, బర్ధమాన్ మిహిదానా , సీతాభోగ్, దహను ఘోల్వాడ్ సపోటా, జల్గావ్ అరటి, వఝకుళం పైనాపిల్, మరాయూర్ బెల్లం వంటి ఉత్పత్తుల కు ప్రపంచవ్యాప్తంగా కొత్త మార్కెట్లలోకి ట్రయల్ షిప్ మెంట్ లను సులభతరం చేసింది.

2021 లో జిఐ ఉత్పత్తుల రవాణాలో నాగా మిర్చా (కింగ్ మిర్చి) నాగాలాండ్ నుండి యుకెకు, మణిపూర్, అస్సాం నుండి బ్రిటన్ కు కు బ్లాక్ రైస్, బ్రిటన్, ఇటలీకి అస్సాం లెమన్, పశ్చిమ బెంగాల్ నుండి మూడు జిఐ మామిడి (ఫజ్లీ, ఖిర్సాపతి, లక్ష్మణ్ భోగ్) రకాలు ,బీహార్ నుండి బహ్రెయిన్ , ఖతార్ కు మామిడి జిఐ(జర్దాలు) రకం ప్రముఖ మైనవి. పశ్చిమ బెంగాల్ లోని దక్షిణ 24 పరగణ జిల్లాకు నుంచి రుచికరమైన స్వీట్ మిట్ జాయ్ నగర్ మోవా 30 కిలోలను కోల్ కతా విమానాశ్రయం ద్వారా బహ్రెయిన్ కు ప్ సా పంపారు.

బీహార్ నుండి జిఐ-ట్యాగ్ ఉత్పత్తుల ఎగుమతులకు పెద్ద ప్రేరణగా, 524 కిలోల జిఐ ట్యాగ్ షాహి లిచ్చిని మొదటి సారి మే 2021 లో బీహార్ లోని ముజఫర్ పూర్ జిల్లా నుండి లండన్ కు ఎగుమతి చేశారు. ఈ సంవత్సరం కూడా జిఐ ట్యాగ్ చేసిన బనగానపల్లె మామిడిని ఆంధ్రప్రదేశ్ నుండి దక్షిణ కొరియాకు ఎగుమతి చేశారు.

జిఐ-ట్యాగ్ చేసిన వ్యవసాయ ఉత్పత్తులకు వారణాసిలో ఎగుమతి కేంద్రాన్ని ముఖ్యంగా జిఐ-ట్యాగ్ చేసిన వ్యవసాయ ఉత్పత్తుల కోసం ఏర్పాటు చేయడానికి రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్ పిఒలు), ఆహార ఉత్పత్తిదారు కంపెనీలు (ఎఫ్ పిసిలు) ఎగుమతిదారులను అంతర్జాతీయ వ్యాపార వర్గాలతో అనుసంధానించడానికి, ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చింది.

జిఐ ట్యాగ్ చేసిన ఉత్పత్తుల ప్రోత్సాహానికి వారణాసిలోని లాల్ బహదూర్ శాస్త్రి అంతర్జాతీయ విమానాశ్రయం డిపార్చర్ ప్రాంతంలో ఒక ప్రధాన ప్రదేశాన్ని గుర్తించారు. లొకేషన్ గుర్తించబడింది. జూన్ 2021లో, సీజన్ మొదటి షిప్ మెంట్ కింద 1048 కిలోల జిఐ ట్యాగ్ డ్ మాలిహబాది దస్సేరి మామిడిని లక్నో నుండి బ్రిటన్ కు , యుఎఇ కి ఎగుమతి చేశారు.మణిపూర్ బ్లాక్ రైస్ (చక్-హావో), మణిపూర్ కాచాయ్ లెమన్, మిజో చిల్లీ, అరుణాచల్ ఆరెంజ్, మేఘాలయ ఖాసీ మాండరిన్, అస్సాం కాజీ నెము, కర్బీ అంగ్లాంగ్ జింజర్, జోహా రైస్, త్రిపుర క్వీన్ పైనాపిల్ వంటి ఈశాన్య ప్రాంత ప్రత్యేక జిఐ ఉత్పత్తులను ప్రోత్సహించడానికి ఎపిఇడిఎ ద్వారా కేంద్రం కొనుగోలుదారు-అమ్మకం దారుల సమావేశాలను లను నిర్వహిస్తోంది, ఎన్ ఈఆర్ రాష్ట్రాలు, ఎఫ్ పిఒలు/ఎఫ్ పిసిలు, ఎగుమతిదారులు, అసోసియేషన్ లు, భారతీయ రైల్వేలు, ఎఐసిఎల్ ఎస్, నాఫెడ్, డిజిఎఫ్ టి, ఐఐఎఫ్ పిటి మొదలైన ప్రభుత్వ విభాగాల ప్రతినిధులతో అవగాహన, సామర్థ్య పెంపుదల వర్క్ షాప్ లను నిర్వహిస్తోంది.

ఇతర ప్రాంతాల నుండి జిఐ ఉత్పత్తులలో సాంగ్లీ ఎండుద్రాక్ష, నాగపూర్ ఆరెంజ్, దహను ఘోల్వాడ చికూ, మరాఠ్వాడా కేసర్ మామిడి, మహారాష్ట్ర నుండి జల్గావ్ అరటి, ఒడిశా నుండి కందమాల్ పసుపు ,కర్ణాటక నుండి బెంగళూరు రోజ్ ఆనియన్, అలహాబాద్ సుర్ఖా జామ, ఉత్తరప్రదేశ్ నుండి కలనమక్ రైస్, తమిళనాడు నుండి మదురై మల్లి మొదలైనవి ఉన్నాయి.

2020లో, అబుదాబిలోని ఎంబసీ ఆఫ్ ఇండియా , వాషింగ్టన్ డిసిలోని ఎంబసీ ఆఫ్ ఇండియా సహకారంతో, ఎపిఇడిఎ షెడ్యూల్ ఉత్పత్తులకు రెండు అతిపెద్ద ఎగుమతి మార్కెట్లయిన యుఎఇ , యుఎస్ఎతో వర్చువల్ బయర్- సెల్లర్ సమావేశాలు నిర్వహించారు.

జిఐ ఉత్పత్తులపై ఈ సమావేశం భారతీయ ఎగుమతిదారులు -యుఎస్ఎ ,యుఎఇ దిగుమతిదారుల మధ్య అనుసంధానానికి ఒక వేదికను అందించాయి. బాస్మతి రైస్, మామిడి, దానిమ్మ, బెంగళూరు రోజ్ ఆనియన్స్, సాంగ్లీగ్రేప్స్/రైసిన్, అరటి ,ఈశాన్య ప్రాంత ఉత్పత్తులైన అస్సాం జోహా రైస్, బ్లాక్ రైస్ (చక్-హావో), నాగా మిర్చా, ,వాటి ద్వారా వచ్చిన ప్రాసెస్ చేసిన జిఐ ఉత్పత్తుల ఎగుమతుల అవకాశాలు గురించి ఎగుమతిదారులకు సమాచారం అందించారు. ఎపిఇడిఎ షెడ్యూల్డ్ ఉత్పత్తుల ప్రమోషన్ కోసం ఏప్రిల్ 2020 నుంచి మార్చి 2021 వరకు యుఎఇ, ఇండోనేషియా, కువైట్ ఇరాన్, థాయ్ లాండ్, భూటాన్, బెల్జియం, స్విట్జర్లాండ్, జర్మనీ, సౌదీ అరేబియా, ఉజ్బెకిస్తాన్ మొదలైన దిగుమతి అవకాశాలు ఉన్న దేశాలతో వర్చువల్ బయర్- సెల్లర్ (విబిఎస్ఎమ్) లు నిర్వహించారు. జిఐ ట్యాగ్ డ్ ఉత్పత్తుల ఎగుమతిపై ప్రత్యేక దృష్టి సారించారు.

బహ్రెయిన్ కు చెందిన అల్-జజీరా గ్రూప్, ఖతార్ లోని దోహాకు చెందిన ఫ్యామిలీ ఫుడ్ సెంటర్ వంటి విదేశీ రిటైలర్ల సహకారంతో దిగుమతి చేసుకునే దేశాల్లో అపెడా ఇన్-స్టోర్ ప్రచార కార్యక్రమాలను కూడా నిర్వహించింది. జిఐ ట్యాగ్ చేసిన నంజన్ గూడ్ బనానా నమూనాలను కర్ణాటక నుండి లులూ గ్రూప్, యుఎఇకి పంపడం కూడా ఎగుమతులను పెంచడానికి దోహదపడింది.

నేటి వరకు 417 రిజిస్టర్డ్ జిఐ ఉత్పత్తులు ఉండగా, వాటిలో సుమారు 150 వరకు జిఐ ట్యాగ్ డ్ ఉత్పత్తులు వ్యవసాయ , ఆహార సంబంధ మైనవి. వీటిలో 100 కు పైగా రిజిస్టర్డ్ జిఐ ఉత్పత్తులు ఎపిఇడిఎ షెడ్యూల్ ఉత్పత్తుల కేటగిరీ (తృణధాన్యాలు, తాజా పండ్లు ,కూరగాయలు, ప్రాసెస్ చేయబడ్డ ఉత్పత్తులు మొదలైనవి) కిందకు వస్తాయి.

# ఐటీఐ పరీక్షలు నిర్వహించని యాజమాన్యం.. కాలేజీ వద్ద విద్యార్థుల నిరసన

హైదరాబాద్, మార్చి 19:అకాడమిక్ ఇయర్ పూర్తి అయినా.. తమకు ఐటీఐ రెండో సంవత్సర వార్షిక పరీక్షలు ఎందుకు నిర్వహించటంలేదని విద్యార్థులు ఆందోళన బాట పట్టారు. వెంటనే పరీక్షలు పెట్టాలని కోరుతూ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని సిద్ధార్థా ప్రయివేటు ఐటీఐ కళాశాల ఎదుట సదరు కళాశాలకు చెందిన విద్యార్థులు శనివారం నిరసన తెలిపారు. ఎన్ని మార్లు సంప్రదించినా పట్టించుకోవటంలేదని సంబంధిత శాఖా అధికారులు స్పందించి వెంటనే తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా విద్యర్థులు మాట్లాడుతూ 2019లో 160 మంది విద్యార్థులు సిద్ధార్థా కళాశాలలో ఎక్ట్రికల్ విభాగంలో అడ్మిషన్ కాగా, అందులో 130 మంది ఫీజులు 80శాతం పైగా చెల్లించామన్నారు. కరోనా కారణంతో జనవరిలో జరగాల్సిన వార్షిక పరీక్షలు మార్చి 14వ తేదీకి వాయిదా వేశారని, చెప్పిన సమయం దాటి పోయినా పరీక్షల నిర్వహణపై నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. ఇదే విషయమై కళాశాలలో సంప్రదించగా పొంతన లేని సమాధానాలు చెబుతూ.. అందరు ఫీజులు చెల్లిస్తేనే పరీ క్షలు ఉంటాయని, ఫీజులు చెల్లించిన వారికి సైతం వారితో పాటే నిర్వహిస్తామని నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాల నిర్ణయంతో తమ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతోందని, మరో ఏడాది సమయం వృథా అవుతోందని వాపోయారు. కళాశాలలో సైతం సరైన ఫ్యా కల్టీ లేదని కరోనా సాకుతో నెలల తరబడి కళాశాల సక్రమంగా నడపలేదని తెలిపారు. వచ్చే 6నెలల్లో ఉద్యోగా నోటిఫికేషన్లకు తమ సర్టిఫికేట్స్ అత్యవసరమని తమకు వెంటనే పరీక్షలు నిర్వహించాలని కోరారు.మరోవైపు ఈ విషయంపై కళాశాల



ఫ్యాకల్టీ వివరణ ఇచ్చారు. విద్యార్థులకు ఇంటర్నల్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిం చామని, ఆ సమయంలోనే డేటాకు సంబంధించి కొన్ని ఇబ్బందులు కలగటంతో కోర్టు ద్వారా మాన్యువల్ హాల్ టికెట్లు ఇచ్చి ప్రాక్టికల్స్ నిర్వహించామన్నారు. ఇప్పుడు కూడా హాల్ టికెట్స్ వస్తే పరీక్షలు నిర్వహిస్తామన్నారు.ఇదిలా ఉంటే.. పరీక్షలు నిర్వహించాలని నిరసన చేసినందుకు కళా శాల నుంచి బెదిస్తున్నట్లు విద్యార్థులు తెలి పారు. కళాశాలలో సీన్‌క్రియేట్ చేసినందుకు నిన్ను తీసేస్తున్నాను.. నీకు పరీక్షలు ఉండవు, సర్టిఫికెట్ రాదు అంటూ కళాశాల తరపు నుంచి బెదిరిస్తున్నారని విద్యార్థులు వాపోయారు

# కేసీఆర్ ఉద్యోగాల ప్రకటనకు పవిత్రత లేదు:బీజేపీ సీనియర్ నేత నల్లు ఇంద్రసేనారెడ్డి

హైదరాబాద్, మార్చి 19: అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ చేసిన ఉద్యోగాల ప్రకటనకు పవిత్రత లేదని బీజేపీ సీనియర్ నేత నల్లు ఇంద్రసేనారెడ్డి అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ ప్రజల్లో సీఎం కేసీఆర్ పలుకుబడి పడిపోయిందని విమర్శలు గుప్పించారు. నిరుద్యోగ యువతను ఎన్నికల్లో వాడుకోవటానికే టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కోచింగ్ సెంటర్స్ అని వ్యాఖ్యానించారు. ఉద్యోగాల కల్పనపై గతంలో మంత్రి కేటీఆర్ పచ్చి అబద్దాలు చెప్పారని అన్నారు. ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయకుండానే చేసినట్లు చెప్పటానికి ఇంకిత జ్ఞానం ఉండాలని మండిపడ్డారు. 33 జిల్లాల్లో కాకుండా పాత పది జిల్లాలో మాత్రమే స్టడీ సెంటర్స్‌ను ఎందుకు ఏర్పాటు చేశారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

రెండు నెలల్లో 80 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని అసెంబ్లీ సాక్షిగా కేసీఆర్ ప్రకటించి ఐదు నెలలు గడిచాయన్నారు. టీఆర్ఎస్ పార్టీ ట్రాప్ లో పడొద్దని నిరుద్యోగ యువతకు విజ్ఞప్తి చేశారు. క్యాబినెట్ ఆమోదం లేకుండా ఉద్యోగ నోటిఫికేషన్ల ప్రకటన ఎలా చేస్తారని నిలదీశారు. రైట్ టూ ఎడ్యుకేషన్ యాక్ట్ ప్రకారమే టెట్ పరీక్షలు నిర్వహించాలన్నారు. ఉపాధ్యాయ సర్వీస్ రూల్స్ తయారు చేయకుండా సీఎం కేసీఆర్ పదే పదే మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని కేసీఆర్‌కు పీకే నివేదించారని తెలిపారు. కాంట్రాక్టు ఉద్యోగుల పక్షాన బీజేపీ పోరాటం చేస్తుందని ఇంద్రసేనారెడ్డి స్పష్టం చేశారు.

# ఎంబీసీ విద్యార్థులకు గురుకులాల్లో నేరుగా అడ్మిషన్ - బీసీ సంక్షేమ శాఖ ప్రతిపాదనలు సిద్ధం

హైదరాబాద్, మార్చి 19: అత్యంత వెనుకబడిన తరగతుల (ఎంబీసీ) కులాలకు చెందిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు బీసీ సంక్షేమ శాఖ చర్యలు చేపట్టింది. మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల గురుకుల విద్యా సంస్థల్లో ఎంబీసీ విద్యార్థులకు ప్రత్యేక కోటా ద్వారా ఎలాంటి ప్రవేశ పరీక్ష లేకుండా నేరుగా సీటు ఇవ్వాలని అధికారులు నిర్ణయించారు. ఎంబీసీ కులాల్లో చాలా మంది పిల్లలు వివిధ కారణాల వల్ల విద్యకు దూరం అవుతున్నట్లు ఉన్నతాధికారులు గుర్తించారు. ప్రవేశ పరీక్ష రాయకపోవడం, వివిధ కారణాల వల్ల మధ్యలో చదువు మానేసిన పిల్లలు వారి తల్లిదండ్రులకు పనిలో సాయంగా ఉంటున్నారు. అలాంటి పిల్లల్ని గుర్తించి వారిని తిరిగి చదువు వైపు మళ్లించేందుకు ప్రత్యేక కోటా నిర్ణయం తీసుకున్నారు. సొసైటీ పరిధిలో వారికి అందుబాటులో ఉన్న గురుకులంలో సీటు పొందే వెసులుబాటు కల్పిస్తున్నారు. 2022-23 విద్యా సంవత్సరం నుంచే నూతన విధానాన్ని అమల్లోకి తెస్తున్నారు. సాధారణంగా గురుకులాల్లో ఐదో తరగతి ప్రవేశానికి కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ నిర్వహిస్తారు.

ఆరు నుంచి పదో తరగతి వరకు బ్యాక్‌లాగ్ సీట్లను ప్రవేశ పరీక్ష ద్వారా భర్తీ చేస్తారు. ఇంటర్ మొదటి సంవత్సర ప్రవేశానికి కూడా ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. ఇకపై ఎంబీసీ కులాలకు చెందిన విద్యార్థులకు ప్రవేశ పరీక్ష మార్కులు ప్రామాణికంగా తీసుకోకుండానే, వారు పరీక్ష రాయకపోయినా నేరుగా సీటు ఇవ్వనున్నారు. "ఎంబీసీ కులాల్లో సంచార జాతులతోపాటు ఇతర పిల్లలు పలు కారణాలతో విద్యకు దూరం అవుతున్నారు. ప్రవేశ పరీక్ష, ఇతరత్రా నిబంధనల వల్ల వారు విద్యకు పూర్తిగా దూరమయ్యే అవకాశం ఉంది. అందుకే వారికి ప్రత్యేక కోటాలో అడ్మిషన్ ఇవ్వాలని నిర్ణయించాం"అని బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం తెలిపారు.

# తెలంగాణలో భానుడి సెగలు.. 40 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రతలు..

హైదరాబాద్, మార్చి 19:తెలంగాణలో ఎండలు క్రమంగా పెరుగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా భారీగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఆదిలాబాద్, రామగుండం, నిజామాబాద్, పెద్దపల్లి, నల్గొండ, భద్రాచలం, మెదక్ తదితర ప్రాంతాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రత నమోదవుతున్నాయి. ఉత్తర, ఈశాన్య భారత నుంచి తెలంగాణలోకి వీస్తున్న వేడి గాలుల ప్రభావంతో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. తీవ్ర ఎండల కారణంగా మరో రెండు రోజుల పాటు వడగాలుల ప్రభావం ఉండే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు దగ్గరగా నమోదు కావడంతో పగ లు సమయంలో జనం రోడ్లపైకి రావడానికి జంకుతున్నారు. దీంతో మధ్యాహ్నం సమయంలో రహదారులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. మార్చి నెలలోనే రికార్డు స్థాయిలో ఎండలు నమోదు కావడం ఆందోళన వ్యక్తం అవుతోంది. ఇప్పుడే ఎండలు ఇలా ఉంటే.. రానున్న రోజుల్లో పరిస్థితులు ఎలా ఉంటాయోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.




